క్లుప్తంగా

గుడిరేవు పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్



రాఖీలు కట్టుకుంటున్న విద్యార్థులు

దండేపల్లి: మండలంలోని గుడిరేవు ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకుని నీవు నాకు రక్షా, నేను నీకు రక్షా అంటూ ఒకరికి ఒకరూ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

భవాని అమ్మవారి ఆలయంలో పూజలు



పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

మందమర్రిరూరల్: పట్టణంలోని కేకే–5 గని పాత సీఎస్పీ వద్ద గల శ్రీ విజయదుర్గ భవాని అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు హాజరయ్యారు.

'కాంగ్రెస్‌తో సంబంధం లేని వ్యక్తికి ఓటు వేయొద్దు'

చెన్నూర్: తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఆన్‌లైన్ ఓటింగ్ ప్రక్రియలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన కారెంగుల శ్రావణ్ పోటీ చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీతో శ్రావణ్‌కు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్న సూర్యనారాయణ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల సుధాకర్‌రెడ్డి, నాయకులు చెన్నూరి శ్రీధర్, ఖాలీల్, ఈర్ల నారాయణ, పాతర్ల నాగరాజు, లింగంపల్లి మహేశ్, ఎండీ ఇందాస్, బొడ్డు రాకేశ్, అన్వర్, వసీమ్, కమలాకర్, కడవండి మహేశ్, సమీర్, సుల్తాన్, కుర్మ సత్తయ్య, లీలా, కవిత, సుగుణలు పాల్గొన్నారు.

నియామకం

భీమారం: ఆదివాసీ నాయకపోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ భీమారం మండల అధ్యక్షుడిగా మనుబోతుల కుమార్‌ని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న తెలిపారు. గంజి రాజన్న మాట్లాడుతూ.. ఆదివాసీ హక్కుల రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేసి, నాయకపోడ్ హక్కుల కోసం పోరాటం చేయనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో అన్ని గ్రామాల్లో పర్యటించి, నాయకపోడ్‌లను చైతన్య పర్చనున్నట్లు తెలిపారు.

రూ.66 వేలు విరాళం

చెన్నూర్: పట్టణంలోని కృష్ణ మందిరానికి ఆర్యవైశ్య జై వాసవి ఆధ్వర్యంలో రూ.66,666లను విరాళంగా ఇచ్చినట్లు ఏవీజేవీ ఫౌండర్ సుధాకుమార్, నూక శ్రీనివాస్, అరవింద్‌శెట్టి తెలిపారు. ఏవీజేవీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దేవాలయాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు.

పొలం బాట పట్టిన సుగుణ



గత ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆత్రం సుగుణ గురువారం పొలం బాట పట్టారు. తన సొంత గ్రామమైన జన్నారం మండలం కొమ్ముగూడలో తమ పొలంలో కూలీలతో కలిసి నాటు వేశారు. తన జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

– జన్నారం



చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీ వంశీకృష్ణ



లక్సెట్టిపేట: జెండా ఎగురవేస్తున్న జడ్జి అసదుల్లా షరీఫ్, కోర్టు సిబ్బంది



మంచిర్యాలరూరల్(హాజీపూర్): జెండా ఎగురవేస్తున్న డీఈవో యాదయ్య, తదితరులు



మంచిర్యాలక్రైం: డీసీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న డీసీపీ ఎ. భాస్కర్



జెండాకు వందనం చేస్తున్న జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి, డీఆర్‌డీవో కిషన్



చెన్నూర్: జాతీయ నాయకుల వేషధారణలో..



బెల్లంపల్లిరూరల్: వేషధారణలో చిన్నారులు



మంచిర్యాలఅర్బన్: కార్మెల్ హైస్కూల్‌లో...



జన్నారం: నృత్యం చేస్తున్న విద్యార్థులు

మువ్వన్నెల రెపరెపలు..!

ఊరూరా జాతీయ జెండా ఆవిష్కరణ | పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు | ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల వేషధారణ

జిల్లా వ్యాప్తంగా ఊరూరా, వాడవాడలా స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వివిధ పార్టీల కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు. చిన్నారులు స్వతంత్ర సమర యోధుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయా చోట్ల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. దేశ స్వాతంత్య్రం కోసం పోరాటాలు చేసి ప్రాణాలర్పించిన మహనీయులకు, అమరులకు నివాళులర్పించారు. పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



శ్రీరాంపూర్: నృత్యం చేస్తున్న విద్యార్థినులు

☞ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు నివాసంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాములు, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ హరీశ్‌చందర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. టీఎన్జీవోస్ భవన్‌లో జాతీయ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆవిష్కరించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాజేశ్వరి, డీఆర్‌డీవో కిషన్, జిల్లా పోస్టాఫీస్‌లో ఉమ్మడి జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ దేవిరెడ్డి సిద్దార్థ, జిల్లా తూనికలు కొలతల శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ లీగల్ మెట్రాలజీ అధికారి శంకర్, సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఆర్టీసీ డిపోలో మేనేజర్ జనార్దన్, డీసీపీ కార్యాలయంలో డీసీపీ భాస్కర్, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ ప్రకాష్, జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు, ఎక్సైజ్ కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి నందగోపాల్, జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ సీఎఫ్‌ఓ శాంతరామ్ జెండా ఆవిష్కరించారు.

☞ హాజీపూర్‌లో డీఈవో యాదయ్య, జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో డీటీవో సంతోశ్, లక్సెట్టిపేట మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ జెండా ఎగురవేశారు.

☞ నస్పూర్ సీసీసీ కార్నర్ వద్ద ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. నస్పూర్ కాలనీలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు జెండా ఆవిష్కరించారు. బీజేపీ ఆధ్వర్యంలో నస్పూర్ కాలనీలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు రఘునాథ్ త్రివర్ణ పతాకం ఎగురవేశారు.

☞ బెల్లంపల్లి జూనియర్ సివిల్ కోర్టు వద్ద న్యాయమూర్తి ముకేష్, మున్సిపల్, కాంగ్రెస్ కార్యాలయాల వద్ద ఎమ్మెల్యే గడ్డం వినోద్, బెల్లంపల్లి శాఖ గ్రంథాలయం వద్ద రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ రేణికుంట్ల ప్రవీణ్, రెవెన్యూ డివిజన్ కార్యాలయం వద్ద ఆర్డీవో హరికృష్ణ, సబ్ డివిజనల్ పోలీసు అధికారి కార్యాలయం వద్ద ఏసీపీ ఎ.రవికుమార్, కేవీకే లో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కె.శివకృష్ణ, విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో డీఈ రాజన్న, అటవీ రేంజ్ కార్యాలయం వద్ద రేంజ్ అధికారి పూర్ణచందర్ జెండా ఎగురవేసి వందనం చేశారు.

☞ చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మున్సిఫ్ కోర్టులో జడ్జి రవి, జాతీయ జెండాలను ఎగరవేశారు. చెన్నూర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు జెండావిష్కరణ చేశారు. బెల్లంపల్లి మండలం తాళ్లగురిజాల గ్రామంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ జెండా ఎగురవేశారు.



చెన్నూర్‌రూరల్: జెండా ఎగురవేస్తున్న డీపీవో వెంకటేశ్వర్‌రావు, తదితరులు



మంచిర్యాలటౌన్: జెండా ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు



మంచిర్యాలటౌన్: జెండావిష్కరణ చేస్తున్న ఆర్డీవో



తాండూర్: చిన్నారులకు బహుమతులు ఇస్తూ..



నెన్నెల: తహసీల్దార్ కార్యాలయంలో...



భీమారం: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్



కాసిపేట: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ భోజన్న



కోటపల్లి: రాంపూర్‌లో వేడుకలు



దండేపల్లి: జెండా ఎగురేస్తున్న తహసీల్దార్ సంధ్యారాణి



రామకృష్ణాపూర్: క్యాతనపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ



వేమనపల్లి: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ రమేశ్, పాల్గొన్న సిబ్బంది



కన్నెపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రావణ్‌కుమార్



బెల్లంపల్లి: జెండా ఎగురవేసి వందనం చేస్తున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు ప్రవీణ్

పార్‌పల్లి భైరవస్వామిని దర్శించుకున్న ఎంపీ

కోటపల్లి: మండలంలోని పార్‌పల్లి గ్రామంలో కొలువైన కాలభైరవస్వామికి గురువారం పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఎంపీ వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ.. అటవీశాఖ అనుమతులు రాకపోవడంతో చెన్నూర్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కోటపల్లి మండలంలోని గ్రామాల్లో అటవీశాఖ అనుమతులు లేక రోడ్లు, కాలభైరవస్వామి ఆలయం అభివృద్ధికి నోచుకోవడంలేదన్నారు. ప్రజల ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి ఫారెస్టు అనుమతులు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలకై




భైరవస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ

త్వరలో కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీవైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, నాయకులు మహేశ్ తివారి, సీతరాం రెడ్డి, హేమంతరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

లాభాల వాటా చెల్లించాలి

శ్రీరాంపూర్: సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కంపెనీ లాభాల నుంచి కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం సీసీసీ గెస్టు హౌజ్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేణుగోపాల్‌రావును ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డీ.బ్రహ్మానందం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. సింగరేణిలో పర్మినెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారన్నారు. లాభాల్లో మాత్రం వాటా ఇవ్వడం లేదన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటా ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ బీ.జనక్‌ప్రసాద్, యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి, నాయకులు త్రిమూర్తులు, శ్రీను, సుధాకర్,



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రామన్న, రవి, సురేశ్, శోభ పాల్గొన్నారు.

ఐఎన్టీయూసీ నేతల భేటీ..

సీసీసీ గెస్ట్ హౌజ్‌లో ఐఎన్టీయూసీ నాయకులు వేణుగోపాల్‌రావును కలిశారు. ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ బీ.జనక్ ప్రసాద్ ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆ యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు, కేంద్ర కమిటీ నాయకులు గరిగె స్వామి, భీంరావు, తిరుపతిరాజు పాల్గొన్నారు.

గనులపై స్వాతంత్య్ర వేడుకలు



బెల్లంపల్లి: జెండా ఎగురవేస్తున్న గని మేనేజర్



జెండాకు వందనం చేస్తున్న ఏరియా జీఎం దేవేందర్



జెండా ఆవిష్కరిస్తున్న బీఎంఎస్ నాయకులు

బెల్లంపల్లి/మందమర్రిరూరల్/శ్రీరాంపూర్: సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు యూనియన్లు వారి కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. నస్పూర్ కాలనీలోని బీఎంఎస్ కార్యాలయం వద్ద ఆ యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయం వద్ద ఆ యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, ఐఎన్టీయూసీ కార్యాలయం వద్ద యూనియన్ బ్రాంచీ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు జెండా ఆవిష్కరించారు. ఆయా యూనియన్ల కార్యాలయాల వద్ద కార్మికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. మందమర్రి ఏరియాలోని జీఎం ఆఫీస్ ఆవరణలో జీఎం దేవేందర్ జెండా ఆవిష్కరించారు. సింగరేణి సంస్థ ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా సమష్టి కృషితో రక్షణ సూత్రాలు పాటించి సాధించాలని పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియా శాంతిఖని భూగర్భ గనిపై గని మేనేజర్ సంజయ్‌కుమార్ సిన్హా జాతీయ జెండాను ఆవిష్కరించారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో, ఏజీఎం కార్యాలయంలో, ఎలక్ట్రిసిటీ, బిల్డింగ్ డిపార్ట్‌మెంట్ విభాగాల్లో పతాకావిష్కరణ చేశారు.



మార్కెట్లో 'శ్రావణ' సందడి

మంచిర్యాలఅర్బన్: వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకుని మంచిర్యాల మార్కెట్ సందడిగా మారింది. శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం కారణంగా దుకాణాలు కిటకిటలాడాయి.